క్లుప్తంగా

వాహనాల తనిఖీ

పీలేరు : ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న వాహనాలకు జరిమానా విధిస్తున్నట్లు ఎంవీఐ విజయకుమారి, డీఎం నిర్మల అన్నారు. మంగళవారం పీలేరు – రాయచోటి మార్గంలో పొంతలచెరువు క్రాస్ వద్ద ఆర్టీసీ, ఎంవీఐ అధికారులు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహనాలు తనిఖీ చేశారు. రికార్డులు సక్రమంగా లేని ఐదు ఆటోలుకు రూ. 32 వేలు విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్టేషన్ మేనేజర్ బాబునాయక్, ఏడీసీలు హనీఫ్, కె.ఎస్. రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఓగా రెడ్డెప్పనాయుడు



పీలేరురూరల్ : మండల ఏఎస్ఓగా రెడ్డెప్పనాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ ఏఎస్ఓ పని చేస్తున్న రామ్మోహన్ బదిలీపై సదుం మండలానికి వెళ్లారు. కలకడ మండలంలో ఏఎస్ఓగా పని చేస్తున్న వై. రెడ్డెప్పనాయుడు బదిలీపై పీలేరుకు వచ్చి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

పశువైద్యాధికారిగా విక్రమ్‌రెడ్డి



తంబళ్లపల్లె: మండలంలోని కన్నెమడుగు పశువైద్యాధికారిగా గుండ్లపల్లి పశువైద్యశాల ఇన్‌చార్జ్‌గా డాక్టర్ విక్రమ్‌రెడ్డి మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన పెద్దమండ్యంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. మండల పశువైద్యాధికారిగా మూగజీవాలకు సకాలంలో మెరుగైన వైద్యసేవలు అందించి పాడి రైతులకు అండగా నిలిచేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అందరి సహకారంతో పశు వైద్యశాల, పశువుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో ఇక్కడ పశువైద్యాధికారిగా పనిచేసిన డాక్టర్ సుజనశ్రీ బదిలీపై కురబలకోటకు వెళ్లారు.

అధికారుల బదిలీ

పెద్దతిప్పసముద్రం: రెవెన్యూ, ఐసీడీఎస్ శాఖల్లో పని చేస్తున్న పలువురు అధికారులు బదిలీ అయ్యారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేసే ధనుంజనేయులు పీలేర్ హెచ్ఎన్ఎస్ఎస్ కార్యాలయంకు బదిలీ అయ్యారు. ఆఫీస్ సబార్డినేట్ సలీమా బేగం ములకలచెరువుకు బదిలీ కాగా అక్కడ పని చేసే నిర్మలమ్మ ఇక్కడి తహసీల్దార్ కార్యాలయంకు వచ్చారు. అదే విధంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్లుగా పని చేసే జయరాణి బి.కొత్తకోటకు, నాగరత్నమ్మ కాండ్లమడుగుకు బదిలీ కాగా వారి స్థానంలో హిజాబ్ ప్యారి, రామలక్ష్మమ్మ నియమితులయ్యారు.

నివాళులు

మదనపల్లె రూరల్ : నియోజకవర్గంలోని మదనపల్లె, రామసముద్రం మండలాల్లో మృతి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులకు నియోజకవర్గ సమన్వయకర్త నిసార్‌అహ్మద్ నివాళులు అర్పించారు. మంగళవారం మదనపల్లె మండలం రామాచార్లపల్లె పంచాయతీ వార్డు సభ్యురాలు, వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీనివాసులు భార్య అక్కాయమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. రామసముద్రం మండలం పురాండ్లపల్లె పంచాయతీ చొక్కాండ్లపల్లె చెంగారెడ్డి భార్య రత్నమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో నియోజకవర్గ సమన్వయకర్త నిసార్‌అహ్మద్, వారి గ్రామాలకు వెళ్లి, స్థానిక నాయకులతో కలిసి మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో రామసముద్రం మండల కన్వీనర్ కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, నాయకులు గెవెన్న, బాలాజీ, స్వామి, ఈశ్వర్‌రెడ్డి, రాధారెడ్డి, వీరయ్యగౌడ్, సుబ్బారెడ్డి, సుజ్ఞానమూర్తి, కత్తిరాజు, రహంతుల్లా, షఫీ, చంద్ర, జగదీష్, చైతు, మురళీ, లక్ష్మీదేవి, గంగాధర్, మల్లికార్జున, శ్రీకాంత్, అబ్దుల్లా, జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచు మృతికి నివాళి

రామసముద్రం: మండలంలోని చొక్కాండ్లపల్లి పంచాయతీ పురాండ్లపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు ఆర్.చెంగారెడ్డి భార్య మాజీ సర్పంచు క్రిష్ణమ్మ(72) మంగళవారం మృతి చెందింది. నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ ఆహమ్మద్ గ్రామానికి చేరుకుని ఆమె పార్థివదేహానికి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె సేవలను కొనియాడారు.

రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి



మాట్లాడుతున్న ఏపీఎం హరి

పెద్దతిప్పసముద్రం: సంఘాల సభ్యులు రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని ఏపీఎం హరి అన్నారు. మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో గొర్రెలు, మేకల ఉత్పత్తిదారుల సంఘం లీడర్లతో సమావేశం నిర్వహించారు. నెలవారి పొదుపు, బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణం, రికవరీ తదితర అంశాలపై ఏపీఎం గ్రూపుల వారీగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా గ్రూపులోని ఒక్కో సభ్యుడు నెలకు రూ.500లకు తగ్గకుండా పొదుపు చేయాలన్నారు. అంతేగాక నెలవారి సమావేశాలు రికార్డుల నిర్వహణ సక్రమంగా లేని గ్రూపులపై నిఘా ఉంచి పర్యవేక్షించాలని రైతు మిత్రను ఆదేశించారు.

టీడీపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు

- చంద్రబాబు ఇలాకాలో అమానవీయ ఘటన
- అప్పు తీర్చలేదని మహిళపై టీడీపీ కార్యకర్త దాష్టీకం
- ఇది ప్రజాస్వామ్యమా..? రెడ్‌బుక్ రాజ్యాంగమా..?
- వైఎస్సార్ సీపీ జిల్లా మహిళాధ్యక్షురాలు షమీంఅస్లాం, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ జిల్లా మహిళాధ్యక్షురాలు షమీంఅస్లాం, చైర్‌పర్సన్ మనూజారెడ్డి తదితరులు

మదనపల్లె రూరల్ : టీడీపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసి కొట్టారంటే ఇది ప్రజాస్వామ్యమా..? లేక రెడ్ బుక్ రాజ్యాంగమా అని జిల్లా వైఎస్సార్ సీపీ మహిళాధ్యక్షురాలు, ఏపీఎండీసీ మాజీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కుప్పం మండలం నారాయణపురంలో, అప్పు తీర్చలేదని పేద మహిళపై, టీడీపీ కార్యకర్త దాడిచేసి నడిరోడ్డుపై జుట్టుపట్టుకుని కిరాతకంగా ఈడ్చుకువెళ్లి చెట్టుకు కట్టేసి దారుణంగా హింసించిన ఘటన అమానవీయమన్నారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వైఎస్సార్ సీపీ మహిళా నాయకులతో కలిసి వారు మాట్లాడుతూ... టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, రాష్ట్రంలో ప్రతిరోజు మహిళలు, బాలికలపై దాడులు చేయడం, అత్యాచారాలు చేయడం, హత్యలు చేయడం, చెట్టుకు కట్టేసి కొట్టడం లాంటి ఘటనలు సర్వసాధారణం అయ్యాయన్నారు. మహిళలకు కూటమిపాలనలో రక్షణ లేకపోగా, దాడులను ఖండించాల్సిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, హోం మంత్రి వనిత నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం.... మహిళల రక్షణపై వారి చిత్తశుద్ధిని తెలుపుతోందన్నారు. రూ.80వేల అప్పుకోసం కొడుకు కళ్ల ముందే కన్నతల్లిని చెట్టుకు కట్టేసి, చితకబాదుతుంటే...తల్లడిల్లిపోయిన బిడ్డ కన్నీళ్లను చూసైనా టీడీపీ నాయకుల మనస్సు కరగకపోవడం శోచనీయమన్నారు. సీఎం సొంత ఇలాకాలో సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే ఘటన జరిగినప్పటికీ, సాక్షి మీడియా కుప్పం ఘటనను వెలుగులోకి తెచ్చేవరకు తెలియనట్లు వ్యవహరించారంటే సిగ్గుచేటన్నారు. ఇదేనా మహిళలకు టీడీపీ నాయకులు ఇచ్చే విలువ అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు సొంత నియోజకవర్గంలో ఇలా జరుగుతుంటే..పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. బాధిత మహిళకు, వైఎస్సార్ సీపీ తరఫున తామంతా సానుభూతిని ప్రకటిస్తున్నామన్నారు. రెండురోజుల్లో నేరుగా కుప్పంకు వెళ్లి బాధితురాలిని పరామర్శించి, ధైర్యం చెప్పి వస్తామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ అన్యాయం జరిగినా వైఎస్సార్ సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో తామంతా బాధితుల పక్షాన అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నీరుగట్టి మేరీ, వైఎస్సార్ సీపీ మహిళా నాయకులు..రోలింగ్ మల్లిక, వినుతాభాయి, అపర్ణ, నాగమణి, శ్యామలమ్మ, అమ్మాజాన్, షమా తదితరులు పాల్గొన్నారు.

జగన్ అంటే నమ్మకం.. బాబు అంటే మోసం

- వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి
- వెన్నుపోటు బుక్‌లెట్ ఆవిష్కరణ



కూటమి పాలనపై వెన్నుపోటు బుక్‌లెట్ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

నిమ్మనపల్లె : మాట తప్పని నైజంతో హామీలు అమలు చేసిన జగన్ నమ్మకానికి నిదర్శనమైతే, ఇచ్చిన మాటను తుంగలో తొక్కి హామీలను గంగలో కలిపిన చంద్రబాబు మోసానికి ప్రతిరూపమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొమ్మేపల్లి శ్రీనివాసులురెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక బస్టాండ్ లో కూటమి ఏడాది పాలనలో చేసిన మోసాలపై వెన్నుపోటు బుక్ లెట్‌ను పంచాయతీ రాజ్ విభాగ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి శేఖర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు ఏడాదిలోనే హామీలు అమలు చేయలేక ప్రజల తిరస్కారానికి గురవుతున్నారన్నారు. కూటమికి ఓటు వేసినందుకు ప్రజలు పశ్చాత్తాప పడుతున్నారన్నారు. ఐదు కోట్ల మందిని మోసం చేసిన చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ, తన అసమర్థతను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మదనపల్లెను జిల్లా చేస్తామని ప్రకటించిన చంద్రబాబు ఏడాది కాలమైనా ఎందుకు చేయలేదన్నారు. ఓట్లు దండుకోవడానికి వెళ్లిన ప్రతిచోట జిల్లా చేస్తామంటూ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నారన్నారు.

ఏడాదిలో ఎమ్మెల్యే ఏం చేశారు ?

ఎమ్మెల్యేగా గెలిచిన షాజహాన్ బాష ఏడాది కాలంలో నియోజకవర్గానికి ఏం చేశారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో మదనపల్లి ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయన్నారు. ఏడాదిగా నియోజకవర్గంలోని సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయన్నారు. మదనపల్లె కందూరు డబుల్ రోడ్డు నిర్మాణం ఎందుకు పూర్తి చేయలేదన్నారు. మదనపల్లె పట్టణంలో ఆక్రమణలు, ట్రాఫిక్ సమస్యలు, ఎమ్మెల్యే అనుచరులు చేస్తున్న భూకబ్జాలు, ఎమ్మెల్యే అసమర్థతను నిరూపిస్తున్నాయన్నారు. సిటిఎం రోడ్డులో చెట్లు తొలగించి గుంతలమయం చేశారన్నారు. మదనపల్లెలో నిర్మిస్తామన్న ఫ్లైఓవర్ బ్రిడ్జిలు ఏమయ్యాయన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేని ఎమ్మెల్యే ఏడాది కాలంలో ఏం సాధించారో ప్రజలకు చెప్పాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, శశిధర్ రెడ్డి, హేమంత్ కుమార్, రెడ్డి భాస్కర్, హోటల్ రఫీ, రవితేజ, ఉదయ్ కుమార్, యోగానంద్ రెడ్డి, రాజగోపాల్, నాగరాజ, దావూద్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిర్వహణ సక్రమంగా లేకుంటే చర్యలు

జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఉమాదేవి



అంగళ్లు అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ చేస్తున్న పీడీ ఉమాదేవి

కురబలకోట: చిన్నారుల భవిష్యత్తు నిర్మాణానికి పునాది వేసే అమ్మఒడి లాంటి అంగన్‌వాడీ కేంద్రాలను బాధ్యతగా నిర్వహించకపోతే చర్యలు తప్పవని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఉమాదేవి హెచ్చరించారు. మంగళవారం ఆమె కురబలకోట మండలంలోని చేనేత నగర్, అంగళ్లు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాల నిర్వహణ పరిశీలన అనంతరం సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లలు ఉన్న ఈ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. నిర్లక్ష్యం సరికాదన్నారు. పిల్లలకు పౌష్టిక ఆహారం, ప్రీస్కూల్ కార్యక్రమాలు, పరిశుభ్రత, ఆరోగ్యం లాంటివి పాటించాలన్నారు. బాలింతలు, గర్భిణీలకు పౌష్టిక ఆహారం సకాలంలో అందించాలన్నారు. పోషణ, ఆరోగ్యం, విద్య వంటి అంశాల్లో మెరుగ్గా పనిచేయాలన్నారు. కిచెన్ గార్డెన్లు పెంపొందించాలన్నారు. ముఖ్యంగా ప్రీ స్కూల్ విద్యపై సమగ్ర అవగాహన ఉండాలన్నారు. సమయ పాలన, పనివేళలను విధిగా పాటించాలన్నారు. తల్లులు కూడా భాగస్వామ్యులు కావాలన్నారు. పిల్లల శ్రేయస్సుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. అంగన్‌వాడీల బలోపేతానికి అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమన్వయంతో పనిచేస్తే చిన్నారుల భవిష్యత్తు విద్యకు గట్టి పునాది పడుతుందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. సీడీపీఓ సుజాత, సూపర్‌వైజర్ చంద్రకాంత, మంజుల, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి పత్రంతో నిరసన



గాంధీ విగ్రహానికి వినతిపత్రంతో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

మదనపల్లె: కార్మికులు 14 రోజులుగా నిరాహారదీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా మంగళవారం మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం కార్మికులు మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ డిమాండ్లను తక్షణమే తీర్చకుంటే ఈనెల 22 నుంచి మెరుపు సమ్మె చేస్తామని, కార్యక్రమాలను స్తంభింపజేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం, ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్తింపు, సాంకేతిక సిబ్బందికి రూ.29,200, నాన్ టెక్నికల్ సిబ్బందికి 24,500 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. ఆప్కాస్ పరిధిలోని నాన్ పీహెచ్ కార్మికులను ఇంజనీరింగ్ విభాగ కార్మికులుగా నమోదు చేయాలని, తమ డిమాండ్లు తీర్చాలంటూ కార్మికులు నినాదాలు చేశారు. దీక్షలో ఎస్‌కే.రెడ్డెప్ప, బాబు, ఎస్.నాగరాజు, ఎంఎస్.కన్నయ్య, గోపాలకృష్ణ, సజాద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వరి సాగులో మెలకువలపై అవగాహన

ఒంటిమిట్ట : వరిసాగులో రైతులు మెళకువలు పాటించడంపై అవగాహన ఉండాలని మండల వ్యవసాయ అధికారిణి మంజుల రాణి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నరసన్నగారిపల్లి, గొల్లపల్లి గ్రామ పొలాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిణి మంజుల రాణి, జెడ్‌బీఎన్ఎఫ్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో వరి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఏఓ మాట్లాడుతూ వరిసాగులో యాజమాన్య పద్ధతి, చీడపీడల నివారణ పద్ధతులను తెలిపారు. అంతేకాకుండా వ్యవసాయ శాఖ ద్వారా జిప్సం సబ్సిడీ కింద స్థానిక రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉందని, కావాల్సిన రైతులు గ్రామ వ్యవసాయ అధికారిణి సంప్రదించాలని తెలిపారు. ఒక టన్ను జిప్సం లూజు రూపంలో రూ.4253లు అవుతుందని, అదే బ్యాగ్ రూపంలో అయితే రూ.5067లు అవుతుందని తెలిపారు. అలాగే జెడ్‌బీఎన్ఎఫ్ అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం కింద సబ్సిడీలో అందించే నవధాన్యాల కిట్లు వేసుకోవడం వలన నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని, అజోళ్లను వరి పొలాలలో పెంచడం వలన యూరియా వాడకం తగ్గించడమే కాక పశువులకు మేతగా కూడా వాడుకోవడం వలన పాలలో వెన్న శాతం పెరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో ఏఓలు ప్రభాకర్ రెడ్డి, జయలక్ష్మి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ చంద్ర, జెడ్‌బీఎన్ఎఫ్, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

నెల రోజుల పాటు ట్రాఫిక్ మళ్లింపు

కలికిరి: కలికిరి నుంచి పీలేరు, తిరుపతి వైపు వెళ్లే వాహనాలను జాతీయ రహదారి పనుల కారణంగా నెల రోజుల పాటు దారి మళ్లించినట్లు సీఐ రెడ్డిశేఖర్ రెడ్డి తెలిపారు. కలికిరి నుంచి మునుపటి రహదారి మీదుగా పీలేరుకు వెళ్లే మార్గం బోయపల్లి సమీపంలో కొత్త హైవే రోడ్డు కలిసే జంక్షన్ వద్ద జాతీయ రహదారి పనులు జరుగుతున్నందున వాహనదారులు కలికిరి క్రాస్ రోడ్డు నుంచి కలకడ రోడ్డుకు వెళ్లి జాతీయ రహదారి ఎడమవైపున లింకు రోడ్డులో నుంచి టి.మాదిగపల్లి వద్ద కొత్త హైవే రోడ్డులో కలిసి పీలేరు, తిరుపతి వైపు వెళ్ళాలన్నారు. సుమారు నెల రోజుల పాటు పనులు జరుగనున్నాయని, అప్పటి వరకు వాహనదారులు గమనించి సూచించిన మార్గంలో వెళ్లాలని సీఐ వాహనదారులను కోరారు.

మాజీ ఎమ్మెల్యే సంతాపం



నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

గుర్రంకొండ: మండలంలోని మర్రిపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు దివాన్‌సాబ్ గారి వలీ మృతి పట్ల పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సంతాపం ప్రకటించారు. వలీ గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని వలీ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట ఎంపీటీసీ యాకూబ్, మాజీ ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రమణ, బాషా తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

రాయచోటి టౌన్ : రాయచోటి పట్టణంలోని మాసాపేట సుగవాసి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఐదుగురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. వీరిని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించారు. సన్మానం పొందిన వారిలో శివకుమార్‌రెడ్డి (హెచ్ఎం రాయచోటి గొర్లమొదివీడు), మాథ్స్ అసిస్టెంట్ వేణుగోపాల్ రాజు (రాజంపేట), ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఎ.నాగయ్య (గువ్వల చెరువు), హిందీ టీచర్ రాజేశ్వరి (సుండుపల్లె), ఫిజికల్ డైరెక్టర్ అంబటి జగదీశ్వరయ్య (వీరబల్లె మండలం మట్లి గ్రామ జెడ్పీహెచ్ఎస్‌కు)బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మనోహర్ బాబు మాట్లాడుతూ బదిలీలు సహజమేనని, అయితే ఎక్కడికి వెళ్లిన పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పేర్లు నమోదు చేసుకొని విత్తనకాయలు పొందాలి

సుండుపల్లి: మండల పరిధిలోని సుండుపల్లి – 1, 2, 3 రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం సహాయ వ్యవసాయ సంచాలకులు (రెగ్యులర్)శ్రీలత నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యంగా రైతులందరూ ఖరీఫ్ సీజను ప్రారంభమైన సందర్భంగా సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను అన్ని రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ శాఖ ద్వారా 40 శాతం సబ్సిడీతో రైతులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు పట్టాదార్ పాస్ పుస్తకం తీసుకొని వెళ్లి మీ సమీప రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకుని కాయలను తీసుకోవాల్సిందిగా చెప్పారు. అదే విధంగా అన్నదాత సుఖీభవకు సంబంధించి పెండింగ్ లిస్టులో ఏ రైతులు ఉన్నారో వారు కచ్చితంగా ఆధార్‌కార్డు, పాస్‌బుక్కు తీసుకెళ్లి సచివాలయాల్లో, వ్యవసాయాధికారుల వద్ద ఇ–కేవైసీ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.మహబూబ్ బాషా, ఆర్ ఎస్ కే సిబ్బంది ముకుందర్, మల్లికార్జున, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి మందితో హార్సిలీహిల్స్‌పై యోగా



హార్సిలీహిల్స్‌పై యోగాకు అనువైన ప్రదేశాలను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్

బి.కొత్తకోట: మండలంలోని హార్సిలీహిల్స్‌పై వెయ్యి మందితో గురువారం యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మదనపల్లె సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ తెలిపారు. మంగళవారం ఆయన యోగా నిర్వహణకు అధికారులతో కలిసి అనువైన ప్రదేశాలను పరిశీలించారు. గవర్నర్ బంగ్లా, దాని పరిసరాలు, స్విమ్మింగ్ పూల్ ఎదురుగా ఖాళీ స్థలంలో నిర్వహించేందుకు అనువుగా ఉంటుందని గుర్తించారు. ఈ ప్రదేశాల్లో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు స్వయంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. యోగా కార్యక్రమానికి హాజరయ్యే వారికి రవాణా ఏర్పాట్లు చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా హార్సిలీ హిల్స్‌పై యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమానికి హాజరయ్యే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఉదయం 6 నుంచి 8 గంటల మధ్య యోగాసనాల కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం కొండ ప్రవేశం వద్ద సర్కిల్‌ను ఆధునీకరిస్తున్న పనులను పరిశీలించారు. తహసీల్దార్ ఎ.బావాజాన్, ఎంపీడీఓ కృష్ణవేణి, ఎంఈఓ రెడ్డిశేఖర్, ఏపీఓ వెంకటేష్, ఏపీఎం రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం

వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి మహిత



మాట్లాడుతున్న కె. మహిత

పీలేరు : రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో కూటమి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కె. మహిత అన్నారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నారాయణపురంలో మునికన్నప్ప అనే కూలీ అప్పు చెల్లించలేదనే కారణంగా అతని భార్య శిరీషను టీడీపీ కార్యకర్త చెట్టుకు కట్టేసి కొట్టడం హేయమైన చర్య అని పేర్కొన్నాను. ఆమె బిడ్డలు రోదిస్తున్నా పట్టించుకోకుండా దాడి చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో ఏ మహిళకు అన్యాయం జరిగినా హోంమంత్రి స్పందిస్తున్న తీరు అత్యంత దారుణంగా ఉందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దాడులను అరికట్టి మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వేర్ హౌస్ డైరెక్టర్ నాగరాజమ్మ, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గపు మహిళావిభాగం అధ్యక్షురాలు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

సోలార్ రూఫ్ టాప్‌తో విద్యుత్ ఆదా



అవగాహన కల్పిస్తున్న డీఈఈ గంగాధరం



కలకడ: మాట్లాడుతున్న ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి

నిమ్మనపల్లె: ఇంటి పైకప్పులపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఆదా చేసుకోవచ్చని, అలాగే విద్యుత్ చార్జీలు తగ్గించుకోవచ్చని విద్యుత్ శాఖ మదనపల్లి డివిజన్ డీఈఈ గంగాధరం అన్నారు. మంగళవారం విద్యుత్ శాఖ ఏడీఈ సురేంద్ర నాయక్ తో కలసి స్థానిక టీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో ప్రధానమంత్రి సూర్య ఘర్ సోలార్ రూఫ్ టాప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఈ గంగాధరం మాట్లాడుతూ... పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా గృహవినియోగదారులకు ఒక కిలో వాట్ కు రూ.30,000, రెండు కిలోవాట్లకు రూ.60,000, మూడు కిలోవాట్లకు రూ.78,000 రాయితీని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రజలు తమ విద్యుత్ చార్జీలను తగ్గించుకోవడానికి ఇంటిపై సోలార్ విద్యుత్ ప్లాంటును ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి విద్యుత్ ఉద్యోగి తమ ఇళ్లపై కూడా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుని ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేసుకోవడం వలన విద్యుత్ వినియోగం తగ్గడంతోపాటు విద్యుత్ బిల్లులో 70 శాతం తగ్గుతాయన్న విషయాన్ని వినియోగదారులకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న రాయితీ విషయాలను, బ్యాంకుల ద్వారా అందుతున్న లోన్ సదుపాయాలను క్షేత్రస్థాయి సిబ్బంది తప్పనిసరిగా వినియోగదారులకు వివరించి సోలార్ రూఫ్ టాప్ లను వారు ఇంటిపై ఏర్పాటు చేసుకునేందుకు సిబ్బంది సహకారం అందించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీ మొత్తం నేరుగా వినియోగదారుల బ్యాంక్ ఖాతాలకు జమ అవుతుందన్నారు. వినియోగదారులు తమ వంతు వాటాగా కేవలం 15 శాతం వెచ్చిస్తే, మిగిలిన మొత్తం బ్యాంకులు రుణంగా ఇస్తాయని వివరించారు. కార్యక్రమంలో ఏఈ నాగరాజ, డీటీ సిరాజుద్దీన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్, విద్యుత్ శాఖ సిబ్బంది ఆది రెడ్డి, మహేష్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై సోలార్ సద్వినియోగం చేసుకోండి

కలకడ : ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం ద్వారా ప్రభుత్వం అందించే రాయితీని సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యుత్ వినియోగదారుడు సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకోవడానికి కృషి చేయాలని ఏపీడీసీఎల్ ఈఈ వై.చంద్రశేఖర్ రెడ్డి కోరారు. మంగళవారం కలకడ విద్యుత్ శాఖ కార్యాలయంలో వినియోగదారులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. సోలార్ విద్యుత్ వినియోగం వలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. థర్మల్ విద్యుత్ వినియోగం వలన వాతావరణ కాలుష్యం పెరిగే అవకాశం ఉందని అన్నారు. బ్యాంకులు సైతం విరివిగా రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. తక్కువ వడ్డీతో స్థానిక యూనియన్ బ్యాంక్‌లో రుణసదుపాయం పొందవచ్చని యూనియన్ బ్యాంక్ కలకడశాఖ మేనేజర్ ప్రశాంత్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో ఏడీఈ శివయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ అరుణ్, ఎనుగొండపాళ్యం సర్పంచ్ మంజుల, లైన్‌ఇన్స్‌పెక్టర్ మస్తాన్ వల్లి, మండల కోఆప్షన్ సభ్యులు ఇనాయతుల్లా, నాయకులు శేఖర్‌నాయుడు, తారకేశ్వర, మనోహర్ రాజు, విజయ్‌కుమార్, విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ యూనియన్ నాయకులు

మదనపల్లె రూరల్ : రాష్ట్రప్రభుత్వం అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా పేర్కొంటూ సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం దారుణమని ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ మదనపల్లె ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షురాలు మధురవాణి, ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి వ్యాఖ్యానించారు. మంగళవారం అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలుచేయాలని కోరుతూ మండల తహసీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీలు గౌరవ వేతనం తీసుకుంటూ పనిచేస్తున్నారని, కనీసవేతనానికి నోచుకోలేదన్నారు. అలాంటి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు అనర్హులుగా పేర్కొంటుందన్నారు. అంగన్‌వాడీలు ప్రభుత్వ ఉద్యోగులు అయితే..వారికి అందించే సౌకర్యాలు మాకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అంగన్‌వాడీలుగా పనిచేస్తున్న వారు సాధారణ, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళలేనని, ప్రభుత్వ పథకాలు అందకపోవడంతో జీవనానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలు జరిగేలా తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు కే.విజయ, జి.గంగా పాల్గొన్నారు.

లూజు విత్తనాలను కొనుగోలు చేయరాదు



నారు మడిని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

సిద్దవటం : లూజు విత్తనాలను రైతులు ఎట్టి పరిస్థితుల్లోను కొనుగోలు చేయరాదని బద్వేల్ వ్యవసాయ సహాయ సంచాలకులు నాగరాజ రైతులకు తెలిపారు. సిద్దవటం మండలం వంతాటిపల్లె రైతుసేవా కేంద్రం పరిధిలో ఉన్న ఎస్.రాజంపేట గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బద్వేల్ ఏడీఏ నాగరాజ మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు, సలహాలు చేశామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం గురించి రైతులకు వివరించామన్నారు. రైతులకు జింక్ సల్ఫేట్, జిప్సమ్, 50 శాతం సబ్సిడీతో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎస్.రాజంపేటలో వరి ప్రధాన పంట రైతులకు ఉత్తమ యాజమాన్య పద్ధతుల గురించి వివరించామన్నారు. వరి నారు నాటకు వారం రోజులు ముందు సెంటు విస్తీర్ణంకు 160 గ్రాముల చొప్పున కార్బోఫ్యూరాన్ గుళికలు వేసుకోవాలన్నారు. దీంతో రసం పీల్చు పురుగు ఉల్లికోడు, కాండం తొలుచు పురుగు నివారించు కోవచ్చునన్నారు. నారు నాటేటప్పుడు నారు కొనలను తుంచి నాటాలన్నారు. కాలి బాటలు తీయాలన్నారు. గట్ల వెడల్పు పెంపు, జింక్, పొటాష్ వాడకం, నత్రజని సమతుల వాడకం, వంటి అంశాలపై రైతులకు వివరించామన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రమేష్‌రెడ్డి, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు ప్రేమ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.